1. వర్షపునీటి pH విలువ 5.6 కంటే తక్కువైతే దానిని ............................ అంటాం.

2. pH విలువ 5.5 కంటే తక్కువైతే ............................ ప్రారంభమౌతుంది.

3. నోటిలో ఉన్న బాక్టీరియా దంతాల మధ్య ఉన్న ఆహార పదార్థాలను వియోగం చెందించి ............................ ఉత్పత్తి చేయడం వల్ల pH తగ్గుతుంది.

4. ఆహారం తిన్న తర్వాత నోటిని .................... స్వభావం ఉండే టూత్‌పేస్ట్‌తో శుభ్రపర్చుట వల్ల ఆమ్లాలను తటస్థీకరించడం ద్వారా దంతక్షయం నివారించవచ్చు.

5. సాధారణంగా మెగ్నీషియం హైడ్రాక్సైడ్ (మిల్క్ ఆఫ్ మెగ్నీషియా) అనే బలహీన క్షారాన్ని ........................... ఉపయోగిస్తారు.

6. రైతులు ఆమ్ల / క్షార స్వభావం ఉన్న మట్టి ఉన్నప్పుడు దానికి ............................ ను కలుపుతారు.

7. ............................ వంటి బలహీన క్షారాన్ని తేనెటీగ కుట్టిన ప్రదేశంలో రుద్దితే నొప్పి తీవ్రత తగ్గుతుంది.

8. కీటకం కుట్టినపుడు కొండి నుండి ............................ విడుదల అవడం వల్ల మంట దురద కలుగుతుంది.

9. దూలగొండి ముండ్లు మనకు గుచ్చుకున్నప్పుడు మిథనోయిక్ ఆమ్లం వల్ల మంట కలుగుతుంది. ఇలాంటి సందర్భాలలో........................ ఆకులతో రుద్దితే ఉపశమనం కలుగుతుంది.

10. క్లోరో ఆల్కలీ ప్రక్రియలో................. వద్ద క్లోరిన్ వాయువు ఏర్పడుతుంది. ................ దగ్గర సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణం ఏర్పడుతుంది.

11. వస్త్ర / కాగిత పరిశ్రమలో ........................ గా బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగిస్తారు.

12. రసాయన పరిశ్రమలో ............................ గా బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగిస్తారు.

13. క్లోరోఫాం తయారీలో కారకంగా........................ పౌడర్‌ను ఉపయోగిస్తారు.

14. పదార్థాలను తొందరగా ఉడికించడానికి .............................................. ను ఉపయోగిస్తారు.

15. వంట సోడా ................................... చెందని బలహీనమైన క్షారం.

16. సోడియం హైడ్రోజన్ కార్బోనేట్ బ్రెడ్ / కేక్ తయారీలో ................................... విడుదల చేయడం ద్వారా పిండి పొంగడానికి మరియు మృదువుగా మారటానికి ఉపయోగపడుతుంది.

17. సోడియం కార్బోనేట్‌ను ($Na_2CO_3.10H_2O$/ బట్టలసోడా) ..............., ............, ................ పరిశ్రమలో ఉపయోగిస్తారు.

18. ఒక లవణం యొక్క ఫార్ములా యూనిట్‌లో నిర్దిష్ట సంఖ్యలో ఉండే నీటి అణువులను .................. అంటారు.

19. జిప్సం($CaSO_4 \cdot 2H_2O$) ను 373 K ఉష్ణోగ్రతకు నెమ్మదిగా వేడి చేస్తే పాక్షికంగా ...................... అణువులను కోల్పోయి కాల్షియం సల్ఫేట్ హెమిహైడ్రేట్($CaSO_4 \cdot 1/2\ H_2O$/ ప్లాస్టర్ ఆఫ్ పారిస్)గా మారుతుంది.

20. విరిగిన ఎముకలను తిరిగి సక్రమంగా అతికించడానికి వేసే కట్టులో ..................... వాడుతారు.